క్లుప్తంగా

నేడు గడపగడపకు మన ప్రభుత్వం

బ్రహ్మంగారిమఠం : మండలంలోని దిరసవంచ పంచాయతీ పరిధిలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. దిరసవంచ సచివాలయం పరిధిలోని రాజుపేట, పెద్దిరాజుపల్లె, పెద్దిరాజుపల్లె ఎస్సీ కాలనీల్లో ఇంటింటికి ఎమ్మెల్యే తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తారన్నారు. కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, జెడ్పీటీసీ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సొసైటీ ప్రెసిడెంట్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొనాలని కోరారు.

కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2023–24 ఏడాదికి గాను ఆరో తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లో చేరేందుకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని కేజీబీవీ స్పెషలాఫీసరు నాగలక్షుమ్మ తెలిపారు. మార్చి 27 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ మొదలైందని ఈ నెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆరో తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ ఎంపీసీలో 40 సీట్లు ఉన్నాయన్నారు.

నేటి నుంచి అయ్యవారిపల్లెలో ప్రత్యేక ఆధార్ క్యాంపు

చాపాడు : మండలంలోని అయ్యవారిపల్లెలో గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్‌నాయుడు తెలిపారు. 2010–16 మధ్య ఆధార్ తీయించుకున్న ప్రతి ఒక్కరూ తమ ఆధార్‌కార్డును అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. వయస్సు, పేరు, చిరునామా ఇంకా తదితర మార్పులు చేర్పులు చేసుకునేందుకు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ కోరారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రొద్దుటూరు : పట్టణానికి చెందిన అనాథ వృద్ధుడు బడిగించల కృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆయనకు అంతిమ సంస్కారాలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు ఆధ్వర్యంలో హిందూ సాంప్రదాయ ప్రకారం కృష్ణ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ సీఈఓ మల్లికార్జున, సభ్యులు శివసాయినాథ్, సుభాన్, సుబ్బయ్య, ఓబులేసు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పవర్‌హౌస్ రోడ్డులో సోమవారం స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన 200 మంది పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, సీఐ ఇబ్రహీం మాట్లాడుతూ పేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కొంత మంది వ్యాపారస్తుల సహకారంతో 14 రకాల వస్తువులతో రూపొందించిన కిట్‌ను 200 మందికి పంపిణీ చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు సిరాజుద్దీన్, సభ్యులు, చలపతి, సమీర్, ధీరేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కామనూరులో ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు : మండలంలోని కామనూరు గ్రామంలో సోమవారం వాగ్దేవి ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ ఎస్.రాఘవరెడ్డి ప్రారంభించారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ వీవీ శివారెడ్డి, డాక్టర్ పి.సమిథ, డాక్టర్ కె.విజయ నాగేంద్ర, డాక్టర్ కె.చక్రధర్, డాక్టర్ తవ్వా సురేష్ రెడ్డి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీ గోవర్ధన్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నరసింహస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయంలోని రికార్డులను డీఈఓ వై.రాఘవరెడ్డి సోమవారం పరిశీలించారు. ప్రొద్దుటూరు డివిజన్ ఉపవిద్యాశాఖాధికారిగా కూడా విధులు నిర్వహిస్తున్న ఈయన డీఈఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి సారిగా డిప్యూటీ ఈఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఆరాధన ఉత్సవ ఏర్పాట్లకు టెండర్లు

బ్రహ్మంగారిమఠం : ఈనెల 27 నుంచి శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన, గురుపూజ మహోత్సవాలు బ్రహ్మంగారిమఠంలో ప్రారంభంకానున్నాయి. ఐదు రోజులపాటు నిర్వహించే ఉత్సవాల కోసం దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం చలువపందిళ్లు, లైటింగ్, డెకరేషన్ల కోసం టెండర్లను ఆహ్వానించారు. టెండర్లను ఓపెన్ చేసి తక్కువ కోట్ చేసిన ప్రొద్దుటూరుకు సప్లయర్స్ నిర్వాహకుడికి పనులను అప్పగించారు.

'జగనన్నే మా భవిష్యత్తు'ను పూర్తి చేయాలి

సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని పార్టీ ఆదేశాల ప్రకారం ఈనెల 20లోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ ఆవరణలో సోమవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, పార్టీ నేతలు, కౌన్సిలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయాల వారిగా ఇప్పటి వరకు ఎన్నెన్ని ఇళ్లు తిరిగారని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ప్రజల వద్దకు వెళ్లేందుకు ఇది చక్కటి మార్గమని తెలిపారు. పార్టీ శ్రేణులంతా ఉత్సాహంతో పనిచేయాలని, నిరుత్సాహం వ్యక్తపరిస్తే అందరికి నష్టం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం మంజూరు చేస్తోందని, ఎవరైనా అలా పథకాలు రాని వారు ఉంటే వెంటనే మంజూరు చేయిస్తామన్నారు. మండల సచివాలయాలయ ఇన్‌చార్జి కల్లూరు నాగేంద్రారెడ్డి, పట్టణ సచివాలయాల ఇన్‌చార్జిలు కాకర్ల నాగేశారెడ్డి, పోసా భాస్కర్, రాజుపాళెం మండల సచివాలయ ఇన్‌చార్జి రాజశేఖరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, పార్టీ మండల కన్వీనర్లు గుద్దేటి రాజారాంరెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాజుపాళెం మండల ఇన్‌చార్జి ఎంపీపీ ఎస్ఏ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ అంజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

నివాళి

మున్సిపల్ వైస్ చైర్మన్ సీఎస్ ఖాజామొహిద్దీన్ తండ్రి సీఎస్ మహబూబ్‌సాబ్(80) సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. అనారోగ్యంతో ఉన్న ఆయన ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వారి ఇంటికి వెళ్లి మహబూబ్‌సాహెబ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. వైస్ చైర్మన్ సీఎస్ ఖాజామొహిద్దీన్‌ను ఎమ్మెల్యే పరామర్శించారు.

ఈ విద్యా సంవత్సరంలోనే పాలిటెక్నిక్ తరగతులు

మైదుకూరు : మైదుకూరుకు మంజూరైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం (2023–24) నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం గత నెలలో మైదుకూరుకు పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై కళాశాల ప్రిన్సిపాల్, ఓఎస్డీ పి.గురుమూర్తిరెడ్డి గత నెల 29న మైదుకూరులో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని కలిశారు. అదే రోజు సాయంత్రం ఎమ్మెల్యే, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, అధికారులు కళాశాల ఏర్పాటుకు అనువైన స్థలం కోసం పట్టణంలో పరిశీలించారు. అయితే సొంత భవనాల ఏర్పాటుకు ముందే ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులను ప్రారంభించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈనెల 30లోపు పాలిసెట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.400, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.100 పరీక్ష రుసుం ఉంటుందని వివరించారు. పాలిసెట్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, ఉపకార వేతనాలు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు.

మరో కొత్త బ్రాంచి 'ఐఓటీ' మంజూరు

మైదుకూరు పాలిటెక్నిక్ కళాశాలకు 'ఐఓటీ' (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) బ్రాంచి మంజూరు అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి రెడ్డి తెలిపారు. మొదటి సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్, మెటలర్జీ (లోహశాస్త్రం) అనే ఐదు బ్రాంచిలు మంజూరయ్యాయన్నారు. ఇప్పుడు కొత్తగా ఐఓటీ బ్రాంచి మంజూరైందని ప్రిన్సిపాల్ చెప్పారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అల్లాడుపల్లెలో నిత్యావసర సరుకుల పంపిణీ



అల్లాడుపల్లె గ్రామ సచివాలయం వద్ద రేషన్ పంపిణీ చేస్తున్న ఎండీయూ ఆపరేటర్

చాపాడు : మండలంలోని అల్లాడుపల్లె గ్రామంలో ఎట్టకేలకు సోమవారం నుంచి నిత్యావసర సరుకుల పంపిణీ మొదలైంది. గత మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీ జరగకపోవటంపై సోమవారం సాక్షి దినపత్రికలో 'అల్లాడుపల్లెలో రేషన్ కోసం ఎదురు చూపులు' అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ అధికారులు నిత్యాసర సరుకుల పంపిణీకి చర్యలు చేపట్టారు. గ్రామంలో ఇంటర్‌నెట్ సమస్య కారణంగా ఆటోలో కాకుండా గ్రామ సచివాలయం వద్ద ఎండీయూ ఆపరేటర్ సరుకులు పంపిణీ చేపట్టారు. బియ్యంతో పాటు కంది బేడలు, చక్కెర పంపిణీ చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు వరం ఫ్యామిలీ డాక్టర్ విధానం



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న డా.ఖాదర్‌వలి

బద్వేలు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన ఫ్యామిలీ డాక్టర్ విధానం పేదలకు వరంలాంటిదని అదనపు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.ఖాదర్‌వలి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాజుపాలెం గ్రామం, అప్పరాజుపేట గ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో సోమవారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించిన ఆయన వైద్యులకు, సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా రోగి ఇంటి వద్దకే డాక్టర్, సిబ్బంది వచ్చి వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. అంతేకాకుండా ఆయా గ్రామాల్లోని గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 14 రకాల రక్త పరీక్షల ద్వారా వ్యాధులను గుర్తించి, మందులను అందిస్తారన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొట్టిగారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జోత్స్న స్వర్ణలత, సీహెచ్‌ఓ రాధ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు తప్పెట ఓబాయపల్లెలో వైద్య శిబిరం

చాపాడు : మండలంలోని తప్పెట ఓబాయపల్లె గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. గ్రామంలో ఉదయం 9.30 గంటలకు సాయంత్రం 4 గంటలకు నిర్వహించే శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు. ఇదే క్రమంలో ఇళ్లలో ఉండే దీర్ఘకాలిక రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వైద్యాధికారి తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు : శ్రీరామ అపార్ట్‌మెంట్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ మునిరెడ్డి సోమవారం ప్రారంభించారు.

ఘనంగా పూర్వపు మఠాధిపతి ఆరాధన



ద్వార పూజ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారులు

బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో పూర్వపు మఠాధిపతులు శ్రీవీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి ద్వితీయ ఆరాధన గురుపూజ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో ఉన్న వెంకటేశ్వర స్వామి సమాధికి కుటుంబ సభ్యులు వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ద్వార పూజ కార్యక్రమం పూర్వపు మఠాధిపతులు పెద్దకుమారుడు వెంకటాద్రి స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వీరభద్రయ్య స్వామి, భద్రయ్య స్వామి, వీరంబొట్లయ్య స్వామి, దత్తాత్రేయస్వామి, గోవిందు స్వామి, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, శిష్యులు, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలపై అలుపెరగని పోరాటం

బద్వేలు అర్బన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలపై అలుపెరగని పోరాటాలు కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మోడీని గద్దె దింపండి – దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో నిర్వహించిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలానికి అనుగుణంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య వ్యతిరేక వాతావరణాన్ని సృష్టిస్తోందని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశంలోని సామాన్య ప్రజలకు ద్రోహం చేస్తోందన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, జి.చంద్రశేఖర్, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, బషీరున్నీసా, వీరశేఖర్, శివకుమార్, అన్వేష్, ఏరియా నాయకులు జకరయ్య, చాంద్‌బాషా, సీపీఐ, సీపీఎం పట్టణ కార్యదర్శులు బాలఓబయ్య, శ్రీనివాసులు, పి.వి.రమణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి



ముస్లిం సోదరులతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

బద్వేలు : పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధి ఎస్టీ కాలనీలోని మసీదులో సోమవారం జరిగిన ఇఫ్తార్ విందులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు నిర్వాహకులు ఆయనను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై విద్యాసంస్థల్లో అవగాహన



అగ్నిమాపక పరికరాల గురించి వివరిస్తున్న అగ్నిమాపక అధికారి రఘునాథ్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం : మండలంలోని కల్లూరు గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. వాటర్ టైప్, ఫోం, డ్రైకెమికల్ పౌడర్ కార్బన్ డై ఆక్సైడ్ వంటి పోర్టబుల్ అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో వివరించారు. వేసవి కాలంలో పిల్లలు ఈతకు వెళ్లే సందర్భంలో తోడుగా పెద్దవారిని తీసుకెళ్లాలని, ఈత రానివారు సరదా కోసం నీటిలోకి దిగవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సోమవారం అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక అధికారి వసంతనాయక్ ఆధ్వర్యంలో సిబ్బంది అగ్నిప్రమాదాల్లో ఆస్తి, ప్రాణ నష్టం ఎలా తగ్గించాలో చూపించారు. ప్రమాదాలు బహుళ అంతస్తుల్లో, విద్యాసంస్థల్లో తలెత్తితే ఎలా నివారణ చర్యలు తీసుకోవాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఎలా వ్యవహరించాలి? అన్న అంశాలపై వసంతనాయక్ విద్యార్థులకు, ఉపాధ్యాయ, అధ్యాపకులకు వివరించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు గ్యాస్ సిలెండర్ మంటల నుంచి ఎలా రక్షణ పొందాలన్న అంశంపై అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

మైదుకూరు : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం మైదుకూరులోని ఎస్‌వీ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. నివాస గృహాలు, కళాశాలలు, కార్యాలయాల్లో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఏవిధంగా స్పందించి మంటలను ఆర్పాలనే విషయాలను అగ్నిమక కేంద్రం అధికారి శివప్ప తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ డి.ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

వేసవిలో పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలి



పాడిరైతులకు మందులు పంపిణీ చేస్తున్న వెంకటరమణయ్య

బద్వేలు అర్బన్ : వేసవి కాలంలో పశువుల్లో వచ్చే వివిధ రకాల వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ టి.వి.వెంకటరమణయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని చింతలచెరువు పంచాయతీ శంకరాపురంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడుతూ పశు సంపద బాగుంటే పాడి పరిశ్రమ బాగుంటుందన్నారు. ఈ శిబిరంలో 23 పశువులకు గర్భకోశ చికిత్సలు, 46 పశువులకు సాధారణ చికిత్సలు, 31 దూడలకు, 50 గొర్రెలకు నట్టల నివారణ మందు తాపించారు. పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్నకేశంపల్లె, రాజుపాలెం పశువైద్యాధికారులు డాక్టర్ పవన్, డాక్టర్ నరసింహారెడ్డి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ వేణుగోపాల్‌రెడ్డి, జూనియర్ ఇంజనీరు జనార్ధన్‌రెడ్డి, టెక్నికల్ ఆఫీసర్ రామ్మోహన్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎం.నరసింహాపురంలో మెగా పశువైద్య శిబిరం

బి.కోడూరు : జిల్లా పశుసంవర్ధకశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పెద్దుళ్ళపల్లె వాటర్ షెడ్ ప్రాజెక్టు పరిధిలోని ఎం.నరసింహాపురం గ్రామంలో ప్రభలవీడు పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మినరసయ్య ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వాటర్‌షెడ్ టెక్నికల్ ఆఫీసర్ వెంకటరమణ, వాటర్‌షెడ్ ట్రైనర్ చైతన్యలు పాల్గొని రైతులకు మందులను పంపిణీ చేశారు. వాటర్‌షెడ్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి దూడలకు నట్టల నివారణ మందు తాపించి రైతులకు మినరల్ మిక్చర్, టానిక్‌లు అందజేశారు. ఈ శిబిరంలో 20 దూడలు, 425 గొర్రెలు, మేకలకు వైద్యం అందించారు. రైతులు వారి దూడలను, జీవాలను ఎండ తీవ్రత నుంచి కాపాడుకోవాలని తెలిపారు. శిబిరంలో ఏహెచ్ఏలు నాగేంద్ర, వంశీ, బాలయ్య, రవి, వలంటీర్లు, రైతులు, వాటర్‌షెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

2007 అసైన్‌మెంట్ లబ్ధిదారులకు న్యాయం చేయాలి

బద్వేలు అర్బన్ : బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.మఠం మండలంలో ఉన్న సోమిరెడ్డిపల్లె, మల్లెపల్లె, పలుగురాళ్ళపల్లె, పాపిరెడ్డిపల్లె, ముడుమాల గ్రామాల్లో 2006, 2007 సంవత్సరాలలో అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు కేటాయించిన లబ్ధిదారులకు సర్వే చేసి భూములు అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్‌లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 సంవత్సరాల క్రితం పేదలకు భూములు కేటాయించినప్పటికీ ఇప్పటి వరకు ఆ భూములను రైతులకు అప్పగించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోవిందు, వెంకటేష్, రమణమ్మ, సుబ్బమ్మ, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : డి.నెం.4/620, 1వ అంతస్తు, గాంధీరోడ్, ప్రొద్దుటూరు-516360, కడప జిల్లా.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30-11-2022 ప్రకారం అనుమతిపొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేసేట్లుటకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడినున్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

[illegible] 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు [illegible] రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం [illegible] డిమాండు నోటీసు జారీ చేయడమైనది.

[illegible] సెక్షన్ 13(4) తో [illegible] ది.14-04-2023న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది [illegible]

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా : 1) యమ్. నరేంద్ర కుమార్, తండ్రి : వెంకటేశ్వరరావు (లేటు), వయస్సు : 38 సం॥, నివాసము : డి.నెం. 16/175, [illegible] పేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా-516360, 2) యమ్. సత్య శ్రీ అన్నపూర్ణ, భర్త : యమ్. నరేంద్ర కుమార్, వయస్సు : 35 సం॥, నివాసము : డి.నెం. 16/475, [illegible], ప్రొద్దుటూరు, కడప జిల్లా-516360, 3) [illegible] : డి.నెం.2/148, [illegible], ప్రొద్దుటూరు, కడప జిల్లా-516360.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.1,03,83,719/- [illegible], లోన్ అకౌంట్ నెంబరు : PRDTRTF1603240002. డిమాండ్ నోటీసు తేది : 24-01-2023.

స్థిరాస్తుల వివరములు

[illegible] సర్వే నెం.550 [illegible] 72 [illegible] 21.960 [illegible] 61 [illegible] 18.605 [illegible] 184 [illegible] సర్వే నెం.369 [illegible]

[illegible]

తేది : 17-04-2023, ప్రదేశం : కడప/జిల్లా. సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : డి.నెం.4/620, 1వ అంతస్తు, గాంధీరోడ్, ప్రొద్దుటూరు-516360, కడప జిల్లా.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

[illegible] లోన్ అకౌంట్ నెంబరు : PRDTRTF1995250002. డిమాండ్ నోటీసు తేది : 24-01-2023. [illegible]

తేది : 17-04-2023 [illegible] సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : డోర్ నెం.4/620, మొదటి అంతస్తు, గాంధీ రోడ్, ప్రొద్దుటూరు-516360, కడప జిల్లా.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 [illegible] లోన్ అకౌంట్ నెంబరు : PRDTRTF2107310013. డిమాండ్ నోటీసు తేది : 06.02.2023. [illegible]

తేది : 17-04-2023 [illegible] సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్